ఇ .ఆఫీస్ .నం .117716/2018ఎ 2

తేది: 01-05-2018

కలెక్టర్ ( పంచాయితి విభాగం)

తూర్పు గోదావరి జిల్లా ,కాకినాడ

## ప త్రి కా ప్ర క ట న

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు గ్రేడ్ –IV పంచాయితి కార్యదర్శుల పోస్టులు నియామకము కొరకు ది .27-12-2016న నోటిఫికేషన్ జారి చేసి తదుపరి నిర్వహించ బడిన అర్హత పరీక్ష నందు ఉత్తీర్ణులై నియామకమునకు అర్హత పొందిన వారి యొక్క జాబితాను తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ , సెలెక్షన్ కమిటీ వారికి పంపుచు నియమావళి ననుసరించి పంచాయితి కార్యదర్శులు గ్రేడ్ –IV పోస్టులు యందు నియామకము చేపట్ట వలసినదిగా ఆదేశములు జారి చేసి యున్నారు .

ఇందు విషయమై నియమ నిబంధనలు ననుసరించి నియామకమునకు అర్హులైన అభ్యర్ధుల జాబితా తయారుచేసి ది .01-05-2018 వ తేదిన తూర్పు గోదావరి జిల్లా ఆధీకృత వెబ్ సైట్ eastgodavari.nic.in నందు ఉంచబడినది .

సదరు వెబ్ సైట్ నందు ఉంచబడిన 1:5 నిష్పత్తిలో అర్హులైన అభ్యర్ధుల జాబితా ప్రకారం ఈ క్రింది పట్టిక నందు సూచించ బడిన తేది, సమయము నందు జిల్లా పంచాయితి అధికారి కార్యాలయం, ఎన్ .ఎఫ్ .సి.ఎల్ . రోడ్, ఆర్ .టి .ఓ .ఆఫిసు వద్ద, కాకినాడ నందు అభ్యర్ధుల విద్యార్థుతలకు సంబంధించి అన్ని ఒరిజినల్ ధ్రువ పత్రములు , నేటివిటీ , కమ్యూనిటీ మరియు వికలాంగులకు సంబంధించి మెడికల్ ధ్రువ పత్రములు , మాజీ సైనికోద్యోగుల ధ్రువ పత్రములు మున్నగు వాటితో క్రింద తెలిపిన తేదిలలో వెరిఫికేషన్ నిమిత్తం తప్పనిసరిగా హాజరు కావలసినదిగా తెలియ జేయడ మైనది.

| తేది | సమయం | రిజర్వేషన్ కేటగిరి | సంఖ్యా |
|---|---|---|---|
| 08-05-2018 | 10.00 గంటలకు | OC (G) | 145 |
| 09-05-2018 | 10.00 గంటలకు | OC(W), SC(W), ST(G), ST(W), BC-A(G),BC-A(W) | 175 |
| 10-05-2018 | 10.00 గంటలకు | BC-B(w), BC-C(G), BC-D(G), BC-D(w), BC-E(G), BC-E(W), VH(G), HH(W), OH(G), Ex. Servicemen, BC-B(G), & SC(G) | 175 |
| | | | 495 |

సదరు జాబితాలు ఈ క్రింది కార్యాలయముల నోటీసు బోర్డుల యందు అభ్యర్ధుల విశదము నిమిత్తం ప్రకటన చేయడ మైనది .

01. జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము నందు
02. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము నందు మరియు
03. జిల్లా పంచాయతీ అధికారి , తూర్పు గోదావరి జిల్లా , కాకినాడ వారి కార్యాలయము నందు

కలెక్టర్ తరపున

01/5/18

జిల్లా పంచాయతీ అధికారి (పూ అ బా )

తూర్పు గోదావరి జిల్లా: కాకినాడ .

01/5/18

నకు :

జిల్లా పౌర సమాచార అధికారి , తూర్పు గోదావరి జిల్లా: కాకినాడ వారికి అన్ని ప్రముఖ దిన పత్రికల యందు ఉచితంగా ప్రచురణ అగులాగున చూడవలసినదిగా కోరడ మైనది .